యేసుక్రీస్తు అందరికీ ప్రభువు ★

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

RNI APTEL / 2006 / 17980
Postal Regd.No. Vsp- 142 / 2015-2017

**CHRISTAVANAADU**
TELUGU FORTNIGHTLY, REGD. NEWS PAPER

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST, ADARSHANAGAR,
VISAKHAPATNAM - 530 040. ANDHRA PRADESH, INDIA.
Call : 9346960601, 9490266640.
christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in

సంపుటి : 9 సంచిక : 13
ఎడిటర్ : వై.కనకరాజు
₹ : 5
2015 ఏప్రియల్ 16-30 పేజీలు : 8

PUBLISHED FROM VISAKHAPATNAM

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును ★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు ★

**బైబిలు విమర్శకులకు సమాధానాలు..**
**మర్మగర్భ వివరణలు..**
**అనేక ప్రశ్నలకు.. సందేహాలకు**
**సమాధానాలు ఒకే చోట!**
**'క్రైస్తవనాడు' 10వ, సంవత్సరంలో**
**ప్రవేశించిన సందర్భాన వెలువడే..**
**..... పుస్తకంలో**

లేఖనాల్లోగల మీకు తెలిసిన మర్మగర్భ సంగతులను ప్రచురించుకునే అవకాశం మీకుంది. సంప్రదించగలరు. ప్రార్థనలతోను సహకరించగలరు.




**శక్తియు, ఐశ్వర్యమును, జ్ఞానమును, బలమును, ఘనతయు, మహిమయు, స్తోత్రమును పొందనర్హుడని గొప్ప స్వరముతో చెప్పుచుండిరి. ★**

పొగడ్తలు మనుష్యులకును, స్తోత్రాలు దేవునికి చెందునని తలస్తే ఆ స్తోత్రాలకు ప్రభువైన యేసుక్రీస్తు అర్హులని తెలియజేయు వివరణ.... బైబిలు ప్రామాణికంగా!

సృష్టిని గూర్చి సమగ్ర వివరణ ఇచ్చు గ్రంథము బైబిలని క్రైస్తవులు నమ్ముదురు. సర్వాధికారియైన దేవుడు సృష్టిని చేయాలన్న తలంపు కలిగిన వెంటనే మొదట తనకు కుమారునిగా మన ప్రభువైన యేసుక్రీస్తును కలుగచేసినట్లు (కనినట్లు) బైబిలు సాక్ష్యమిస్తుంది! **2**



అడిగేవాడు, ఆశించేవాడు ఎవడైనా 'తృప్తి'లేనివాడే.

**- సుందర చైతన్య**



వేశ్యను క్షమించాడు యేసు. వేషధారణను మాత్రం క్షమించదు.

**-పి.జోషి,** హైద్రాబాద్.





చిత్తశుద్ధి లేనిదే లక్ష్య సిద్ధి కుదరదు. అతి చంచలమైన దృష్టిని అదుపులో పెట్టినప్పుడే ఏకాగ్రత లభిస్తుంది.

**- ఎన్‌టిఆర్,**
'దానవీరశూరకర్ణ' చిత్రంలో

**ఆంధ్రప్రదేశ్ NORTH EAST WEST SOUTH తెలంగాణ**

## పాలనలో దూకుడు పెరగాలి!







కేంద్రంలో మోది, తెలుగు రాష్ట్రాల్లో చంద్రబాబు, కెసియార్‌లు పాలనలో మరింత దూకుడు చూపాలన్నది విశ్లేషకుల మాటేగాక ప్రజల్లో అత్యధిక శాతం వారి అభిప్రాయం కూడాను. వారికొచ్చే ఆలోచనలు అమలు జరుపుటలో వ్యయ ప్రయాసలు, నిరంతర ప్రయాణాలుంటాయి. వారు అలా ముమ్ముందుకు సాగాలంటే వారి ఆరోగ్యం బాగుండాలి. అందుకు మన ప్రార్థన సహకారాలు ఉండాలి. కాబట్టి మన సంఘాల్లో మరింత ఎక్కువగా వారికోసం ప్రార్థించాలన్నది పలువురు క్రైస్తవ నాయకులు, కాపర్లు, విశ్వాసుల కోరిక. వారి ఆరోగ్యమే వారి పార్టీలకు, మనకు మేలు చేయగలవని అనేకమంది క్రైస్తవులు నమ్ముతున్నారు.. ఇతరులకూ చెబుతున్నారు.. అనేకచోట్ల జరిగే చర్చల సారాంశమూ ఇందుకు భిన్నంగా లేదు.

## సువార్త పరిచర్యల్లో ఆంధ్రాబాప్టిస్ చర్చ్



విశాఖ బాప్టిస్టులకు తల్లి సంఘంగా పేరెన్నికగన్న సంఘం విశాఖ - 1లోనున్న ఆంధ్రాబాప్టిస్ట్ సంఘం. సంఘం తరపున సువార్త కార్యక్రమాల్ని జరుపుతూనే ఉంటారు. సువార్త కార్యక్రమాలకు ప్రత్యేక పర్యవేక్షణ విజయకుమార్ చూస్తుంటారు. ఆ కార్యక్రమాలకు సంబంధించిన చిత్రమే మీరిక్కడ చూస్తున్నది.

'మేగా గాస్పల్ కేంప్' పేరుతో వెనుకబడిన గ్రామాల్లోను, కొండ ప్రాంతాల్లోను సువార్తను ఆంధ్రా బాప్టిస్ట్ చర్చ్ జరుపుతుంది. అందులో బాగంగానే జరిగిన ఈ సువార్త కేంప్‌లో సంఘం పాల్గొంది. ఇప్పటి వరకు సువార్త ప్రకటించబడని కొండ ప్రాంతాలకు సహితం విశ్వాసులతోబాటు సంఘపెద్దలు వెళ్లి సువార్తను వినిపించారు. వారి అక్కరలనుబట్టి వారికి సహాయమందించారని సంఘం తెలిపింది. సువార్త విన్న అనేక గిరిజన గ్రామస్తులు తమచే ప్రార్థనలు చేయించుకొనుట తమకెంతో సంతోషాన్ని కలిగించిందని వారు తెలిపారు.

## అట్టడుగు వర్గాలకీ న్యాయఫలమందాలి : జస్టిస్ కళ్యాణ్ జ్యోతి సేన్ గుప్తా

ఏపి బార్ కౌన్సిల్, హైకోర్టు న్యాయవాదుల సంఘం సంయుక్తంగా భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ 125వ జయంతోత్సవాలను నిర్వహించాయి. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కళ్యాణ్ జ్యోతి సేన్ గుప్తా ముఖ్య అతిధిగా హాజరయ్యారు. భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయం నెరవేరాలన్నారు. అది నెరవేరాలంటే ప్రజలందరికి.. మరిముఖ్యంగా అట్టడుగు వర్గాల వారికీ న్యాయఫలాలు అందాలన్నారు.

## బ్రదర్ పి.ఐజక్‌లాంటి బోధకుల బోధలపై 'క్రైస్తవనాడు' వివరణలు!



**చదవండి.. లేఖనాలతో సరిపోల్చండి.. లేఖనాలే మనకు ప్రామాణికం. సత్యాన్ని గ్రహించండి. వీలున్నంత మందితో పంచుకోండి! తద్వారా దుర్బోధల్ని ఖండించండి!! క్రీస్తుకు శిష్యులై దుర్బోధకుల ఆట కట్టించండి!!!**
**(వివరణలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో..)**

శిక్షణ ఉచితం!

# మన్నా బైబిల్ స్కూలు

ఫోన్స్ : 9866809566
9849965103

**బైబిలు స్టడి మరియు శిక్షణ**

విశాఖలోనున్న ఆదర్శనగర్, ఆరిలోవ, మధురవాడ, ఎం వి పి కాలనీ పరిసర ప్రాంతీయులకో **సదావకాశం!**

మే నెల నుంచి తరగతులు ప్రారంభం!

అవసరమును బట్టి మ్యాప్ పాయింటింగ్ మరియు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌తో బోధించబడును.

సంప్రదించండి : **మన్నం రూబేను, జయమ్మ**
డోర్ నెం. : 4-45/2, సుందర్‌నగర్, పాత డైరీఫారమ్, విశాఖపట్నం - 530 040

## మట్టలాదివారం, గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్‌ను ఘనంగా జరుపుకున్న బాప్టిస్ట్ సంఘాలు!

విశాఖలో ఆంధ్రాబాప్టిస్ట్ చర్చి, క్రైస్ట్ చర్చ్, కల్వరి చర్చి, ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్, క్యుయంబి చర్చ్ తదితర చర్చిలు ఈస్టరు ముందొచ్చే ఆదివారాన్ని మట్టలాదివారంగా జరుపుట వారికి ఆనవాయితి. దాన్ని బట్టి వారు ఆరాధనకంటే మందుగానే వీదుల్లో మట్టలు పట్టుకుని ఊరేగారు. ఆ విధంగాను ఇతరుల్లో ప్రభువును ప్రకటిస్తుంటామని వారంటుంటారు.

మహిమెవరికి ఇస్తున్నారు?! / దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 3
టి.వి. బోధకుల దాడిలో..! విశ్వాసులు ఎదిగేదెప్పుడు?! 4
మాటల్లో... చేతల్లో... దేవునిదే ప్రథమస్థానం కావాలి / అధ్యక్షుడు, సంఘపెద్ద, సంఘనాయకులు ఏ పేరేతైనేం... ఇలా ఉండరాదు! 5
'నాయకత్వపు విలువలు' - బిషప్.ఎం.ఎ.పాల్ 6
'మోసము' - డా.జాయ్ చెరియన్ 7



ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును. ★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను ★

(మొదటిపేజీ తరువాయి) పూర్వకాలమందు (మనవులు ఊహించుటకు అవకాశం లేనటువంటి కాలం) తన సృష్ట్యారంభమున తన కార్యములతో ప్రథమమైనదిగా యెహోవా (తండ్రియైన దేవుడు) నన్ను (మన ప్రభువైన యేసుక్రీస్తును) కలుగచేసెను. ★

పై వచనంలో "నన్ను" కలుగజేసెనని వ్రాయబడినది జ్ఞానమును గూర్చి అని బైబిలునందు చదువగలం. దేవుడు సృష్టి ఆరంభానికి ముందు తన కార్యములలో మొదటిదిగా జ్ఞానాన్ని కలుగజేసినట్లు తెలిసింది. ఇంతకూ జ్ఞానమంటే బైబిలేం చెబుతుందని లేఖనాలను పరిశీలిస్తే.....

**పిలువబడిన వారికే క్రీస్తు దేవుని శక్తియును, "దేవుని జ్ఞానమునై యున్నాడు" ★**

క్రీస్తుప్రభువు దేవుని జ్ఞానమని, పిలువబడినవారమైన మనకు (క్రైస్తవులకు) తెలిసిన విషయమే. జ్ఞానమైన క్రీస్తు ఈ లోకాన్ని కలుగజేసెనని, ఆయన లేకుండా ఏమియు కలుగలేదని, కలిగియున్నవేవైనా ఆయన (క్రీస్తు) ద్వారానే కలిగినవని బైబిల్లో

మరో చోట చదువగలం. వాక్యమే దేవుడు. దేవుడైన ఆ వాక్యమే కృపాసత్యసంపూర్ణుడిగా శరీరధారియై మన మధ్య నివసించెనని బైబిలు చెప్తుంది. దాన్ని బట్టి ఆయన దేవుని దగ్గర వాక్యరూపాన (శబ్ద రూపాన) ఉన్న దేవుడని తెల్సుకోగలుగుతున్నాం. ఆయన కూడా దేవుడైనను, దేవుని యొద్దవుండుట విడిచిపెట్టకూడని భాగ్యమని ఎంచుకొనక మన మధ్య మానవునిగా కాలం సంపూర్ణమైనప్పుడు అనగా జన్మించవలసిన సమయం ఆసన్నమైనప్పుడు కృపాసత్య సంపూర్ణునిగా జన్మించెనన్న బైబిలు సాక్ష్యాన్నే మనం అనేకులకు ప్రకటిస్తున్నాం. ఇది ప్రభువు మనకిచ్చిన ఆజ్ఞ. ఎందుకు ఆయన ఈ లోకంలో జన్మించవలసి వచ్చిందని ఆలోచిస్తే మన పాపాలను క్షమించుటకు ఆయన తన పరిశుద్ధ రక్తం చిందింపవలెనన్నది దేవుని ప్రణాళిక యైయున్నది. ఎందుకంటే

**రక్తం చిందింపకుండా పాప క్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చును. ★**

రక్తం వలన మాత్రమే మానవుల పాపాలు క్షమించుటకు అవకాశం ఉందని బైబిలు పై వాక్యం ద్వారా బయల్పరుస్తుంది. అలా చిందింప బడిన రక్తం పరిశుద్ధమైనదిగా ఉండాలని దేవుని ఉద్దేశం. ఎందుకనగా దేవుడు పరిశుద్ధుడు.

రక్తం అనుదానికి దైవగ్రంథమైన బైబిలు ఇచ్చు వివరణ.... ప్రాణం. మన పాపాలకు ప్రాయశ్చిత్తంగా ప్రభువైన యేసుక్రీస్తు తన పరిశుద్ధ రక్తం అనగా ప్రాణం ఇచ్చారు. ఆయన బ్రతుకుకాలంలో ఎంతో పరిశుద్ధునిగా జీవించినట్లు చరిత్రలో అనేక ఆధారాలు కలిగిన బైబిలు నొక్కివక్కాణిస్తుంది. మన పాపాలు తీసివేయుటకు తన పరిశుద్ధ రక్తం శిలువపై కార్చిన ప్రభువైన యేసుక్రీస్తు స్తోత్రార్హుడు.

**ఈయన సర్వాధికారియైన దేవుడైయుండి నిరంతరము స్తోత్రార్హుడైయున్నాడు. ★**

మనపట్ల ఆయన చేసిన కార్యాలు తలచుకుంటే మన కన్నులకు ఆశ్చర్యం కలగాలి. ఏ మానవుడును ఇతరుల కొరకు అటువంటి కార్యాలు చేయలేదు, చేయబోడు. ఆయా కార్యాలు ఆయన మనకోసం జరిగించినందుకు ఆయనకే స్తోత్రాలు చెల్లింప బద్ధులమైయున్నాము. దేవుని అనేక విధాలుగా తలస్తూ పూజిస్తున్న ఆనాటి రోజులలో.. తండ్రియైన దేవున్ని, ఆయన ఉన్నతత్వాన్ని ఆనాటివారికి బయలుపరచి, గ్రహించుటకు కావలసిన వివేకమును యేసు అనుగ్రహించారని బైబిలు చెప్తుంది. దేవుని ఎరుగుటకు అన్ని విధములుగా మనకు మార్గము చూపే పరిశుద్ధ గ్రంథమే బైబిలు. బైబిలు దేవుని వాక్యము (శబ్దం లేక మాట, వాక్కు). ఆ వాక్యమే మన ప్రభువైన యేసుక్రీస్తు. బైబిలును సంపూర్ణముగా ఎరుగుటయే దేవుని ఎరుగుట. మన బ్రతుకు కాలంలో మనమందరము సంపూర్ణులగుటకు సాగిపోదాం. అలా అందరూ వాక్యములో సంపూర్ణులగుటయే దేవుని చిత్తం.

సంపూర్ణత్వం కోరుకునే వాదందరు దేవుని కుమారుడైన యేసుక్రీస్తు యందున్న వారై సత్యవంతుని (తండ్రియైన దేవుని) యందున్నారని మరో లేఖనం చెప్తుంది. ఆయన వలన మనము దేవునిలో ఉన్నామన్న మాటే ఇహమందు మనకెంతో ఊరటనిస్తుంది. దేవునిలో ఉండటమంటే మాటలు కాదుసుమా! అదెంతో భాగ్యం. దేవుని, ఆయన మహాశక్తిని ఎరిగినవారికి, ఆ దేవునిని మన ప్రభువైన యేసుక్రీస్తు (బైబిలు) బయలు పరచగా తెలుసుకుంటున్నాము. లేకపోతే దేవునిని తెలుసుకునే అవకాశమే లేదని మన నమ్మిక.

**ఏ మానవుడును దేవుని ఎప్పుడును చూచి యుండలేదు. ★**

పై వాక్యాన్ని బట్టి ఎవరు దేవున్ని చూడలేదని నమ్మాలి. దేవుడే దాన్ని వ్రాయించారు కాబట్టి. దాన్నెవరూ తప్పు పట్టరాదు. అలా తప్పుగా, వాక్యవ్యతిరేకంగా మాట్లాడే అర్హత ఎవరికినీ లేదు. అలా ఎవరైనా మాట్లాడితే బైబిలునందుగల దేవుని ఉద్దేశాలను పూర్తిగ అకళింపు చేసుకొనని వారిగా వారిని భావించాలి. అలా మాట్లాడువారు తర తరాలుగా వినేవారు మాత్రమే అయివుండి విన్నవాటినే చెప్పువారని బైబిలును పరిశీలనగా చదివి గ్రహించు విజ్ఞులైన క్రైస్తవులు సుళువుగా తెలిసికొందురు. అట్టివారు మీరేమి వినుచున్నారో చూచు కొనుడి అను ప్రభువు ఆజ్ఞను ధిక్కరించిన వారే అనుటకు సందేహమక్కరలేదు. విన్నవి ఎక్కడ చూడాలి అని ఆలోచిస్తే మనకివ్వబడిన బైబిలునందు మాత్రమే నన్నది మనకు తెలియని విషయంకాదు. బైబిలును ధ్యానించుటచే మన ప్రభువైన యేసుక్రీస్తు దినమందు మనందరమును నిరపరాధులై యుండునట్లు అంతమువరకు (మన బ్రతుకు కాలం) ఆయన మనలను స్థిరపరచునన్న లేఖనాన్ని బైబిల్లో చూడగలం. పాపమున్న లోకంలో ఉన్న మనల్ని దేవుని కొరకు ప్రజలనుగా, తనకు సహోదరులుగా, ఎంచుకొన్న యేసుక్రీస్తు ప్రభువు స్తోత్రార్హుడు. తన అమూల్యమైన పరిశుద్ధ రక్తంతో మన ప్రతి పాపాలను కడిగి దేవుని చెంతకు చేర్చు బాధ్యత నిరంతరం నెరవేర్చు యేసుక్రీస్తు కంటే మనకు ఈ లోకంలో స్తోత్రార్హుడు ఎవరున్నారు! ఆలోచించండి. ఆయనను గూర్చి బైబిలునందు వ్రాయబడిన మరొక వచనం చూద్దాం.

**ఆయనే మన పాపములకు శాంతికరమై యున్నాడు. మన పాపములకు మాత్రమే కాదు సర్వలోకమునకు శాంతికరమై యున్నాడు. ★**

లోకమునకు శాంతికరమై యున్నాడని బైబిలునందు చదువు మనము, చదువని అనేకులకు అనగా సర్వలోకమునకు ప్రకటింపవలసిన వారము కామా? అలా ప్రకటింపని వారెవరైనా యేసుక్రీస్తు ఆజ్ఞను నెరవేర్చని వారే సుమా! అందుకు రుజువుగా ఆయన మనకు ఇచ్చిన ఆజ్ఞ ఏమిటో చూసి గ్రహించుకుందాం.

**మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. ★**

ప్రభువైన యేసు క్రీస్తును నమ్ము క్రైస్తవులందరూ ఆయన ఆజ్ఞను పాటింపబద్ధులు. మీరు ప్రభువును ప్రకటిస్తున్నారా? మీకై మీరు వేసుకోవాల్సిన ప్రశ్న ఇది. సువార్త (క్రీస్తు జనన, మరణ, పునరుత్థానము) ప్రకటింపకపోతే నాకు శ్రమ అని పౌలు వ్రాస్తే, ఆ శ్రమ పౌలుకు మాత్రమే అని భ్రమించకండి. ప్రియులారా! ఆ మాట క్రైస్తవులందరిని గూర్చి వ్రాయబడిందని గ్రహించి జాగ్రత్తపడండి. అలా మనందరమును "కూడి" ప్రకటిస్తే ఆయన మనకు మాత్రమే కాదు గాని సర్వలోకులకు స్తోత్రార్హులవగలరు. అలా ప్రకటించు భాగ్యం ప్రభువు మనందరకును ఇప్పుడే దయ చేయునుగాక –ఆమేన్

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమపరుస్తున్నప్పుడు మనలో కొందరిలా ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇందుకు భిన్నంగా చాలామంది ఇతరుల గ్రంథాలు, విశ్వాసుల జోలికెళ్తూ వివాదాలకు కారణమౌతున్నారన్నది వింటున్నాం. ఇది లేఖన వ్యతిరేకమన్నది బైబిల్లో పట్టున్నవారిమాట. లోపల పేజీల్లో బైబిలుకు సంబంధించిన అనేక వివరణలు ఇస్తూ విశ్వాసులను కాపర్లను బలపరుస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. అందెట్టి సందేహాలు, ప్రశ్నలున్నా కార్యాలయానికి ఉత్తరం వ్రాయండి. మీరు వ్రాసిందాన్నిబట్టి మరింత వివరణ తదుపరి పేపర్లలో ఇస్తాం. -ఎడిటర్

**లోకోక్తులు :**

- గ్రంథాలు ఏనాడూ మతాలను సృష్టించవు; మతాలే గ్రంథాలను సృష్టిస్తున్నాయి. - స్వామి వివేకానంద
- భూమ్మీద మనిషంత గొప్పవాడు లేడు. మనిషి మెదడంత గొప్ప అవయవం మరొకటి లేదు.
- ఓర్పుకి, మొండితనానికి తేడా ఏమిటంటే, ధృడచిత్తం వల్ల ఒకటి వస్తే అది లేకపోవడం వల్ల రెండోది వస్తుంది.


శిక్షణ పొందండి ! శిష్యులనుగా చేయండి!!

# మరనాత వేద పాఠశాల - విశాఖ

మరనాత విశ్వాస సమాజపు పరిచర్య

'దైవసేవ-దేశసేవా తత్పరులైన యువతకు అద్భుత అవకాశం'


స్థాపకులు శ్రీ గుళ్ళపల్లి మోజెస్‌చౌదరిగారు

జన్మ, కర్మ పాప బంధితులు, బానిసలైన మానవాళికి యేసుక్రీస్తు యొక్క అవతారంలో విముక్తి లభ్యమైనది. ఈ గొప్ప సువార్తను ప్రజలు విశ్వసించి, పాప విమోచన, ఆత్మ రక్షణ పొందాలంటే ఈ శుభవార్తను తెలుగునాట చాటించే వారుండాలి. అందుకు సుశిక్షితులైన యువత కావాలి! లేవాలి!! అందుచేతనే వేదాంతికుడైన పౌలు 'ప్రజలు..వినని వానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు?' అని వాపోయాడు.

ఇటువంటి దైవసేవ చేయాలనే ఆశ, దేవుడు పిలిచాడనే నిశ్చయత మరియు ఆయన పనిపట్ల సమర్పణ గలవారికి వాక్య, సేవా తర్ఫీదు నివ్వాలనే దర్శనంతో 'మరనాత వేద పాఠశాల' 25 సంవత్సరాల క్రితం దైవదాసులు శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారిచే స్థాపించబడింది.

**నిర్వహించు కోర్సు :** 1) Diploma in Biblical Studies (D.B.S) రెండు సంవత్సరములు (4సెమిస్టర్లు)
2) Bachelor of Theology (B.Th) మూడు సంవత్సరములు (6సెమిస్టర్లు)

**అర్హతలు :-** రక్షణానుభవము, సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ, 18సం॥ పైన వయస్సు గలవారు

వాక్యతర్ఫీదు పొందనాసక్తి గలవారు అప్లికేషన్ నిమిత్తము రూ. 50/- లు పంపి, పొంది, పూర్తిచేసి వెంటనే పంపించవలెను.

స్త్రీలకు ప్రత్యేక వసతి

**భోజనము, వసతి :** ఉచితం
**బోధనా భాష :** తెలుగు

ఏప్రియల్ 13 నుండి మే 23 వరకు 40 రోజులు ప్రత్యేక వేసవి తరగతులు నిర్వహించబడును.

**ప్రత్యేకతలు**
ఉన్నత విద్యార్హతలు, వాక్య పరిజ్ఞానము, స్వదేశి, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపక బృందం, వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము, కంప్యూటర్, ప్రాధమిక ఆంగ్ల భాష





వివరములకు :
రెవ. శిరిపురపు సైలస్ ప్రకాష్ M.Com., M.Div. (U.S.A),
డైరెక్టర్, మరనాత వేద పాఠశాల
50-43-9, పి & టి కొలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013
సెల్ : 9848124651, 9949590555, 8897884111
maranathavisakha@gmail.com, maranathavizag@yahoo.com


రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కార గ్రహీతలకు ఎఐసిసి (ఎపి)

# సన్మానం!


సన్మానించబడుతున్న ఎయంజి డైరెక్టర్ డా. అరుణ్ కుమార్ కె. మహంతి


కార్యక్రమంలో పాల్గొన్న క్రైస్తవ నాయకులు, కాపర్లు విశ్వాసులు.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# మహిమెవరికి ఇస్తున్నారు?!

క్రైస్తవుల్లో అనేకులు అతి దీన స్థితిలోనుండి ధనవంతులుగా ఎదిగామని చెప్పుకొనుట వింటుంటాం. కానీ అదే వ్యక్తులు ధనం కల్గిన తర్వాత క్రీస్తుకు మహిమ ఇచ్చుటలో భ్రష్టులైపోతున్నారని లేఖన ప్రేమికులు చెప్తుంటారు. అట్టి వారి జీవితాలు గమనిస్తే ఆ మాటలు యధార్థాలన్పించకమానదు. ఏమీ లేని స్థితిలో ఏ పట్టింపులు, ఆచార వ్యవహారాదులు పాటించక కేవలం యేసు భజనే చేస్తారు. ప్రభువు వీరిని నమ్మి తన సేవ బహు ఘనంగా జరుపుతారని 'లోకంలో' అభివృద్ధి పరుస్తారు. అప్పుడు మొదలవుతుంది వీరిలో భ్రష్టత్వం. అప్పటి నుండి లోకస్తుల మాటలే వీరికి శిరోధార్యం. లోకాన్నే అనుసరిస్తారు. వీరి ఇండ్ల నిర్మాణాల్లో 'వాస్తులు'పాటిస్తారు. వీరి వాహనాలకు 'లక్కీ' నెంబర్లు అని భ్రమపడ్తూ 9,7 టోటల్ సంఖ్య వచ్చేలా నెంబర్లను 'అధిక సొమ్ము' వెచ్చించి కొంటుంటారు. ఇవన్నీ లోకాచారాలు, నమ్మకాలు. అవి వారికి సరి అన్పించవచ్చు. ఆ సంగతి మనకు అప్రస్తుతం; కానీ, క్రీస్తునంగీకరించిన వారికి అవసరమా? అన్నదే నా ప్రశ్న. ఎందుకంటే ఆయా నమ్మకాలున్న క్రైస్తవేతరులు మీరు వాస్తుప్రకారం కట్టిన ఇంట్లో ఉన్నారు కాబట్టే బాగున్నారు. మరియు లక్కీ నెంబరు గల వాహనం వాడుటవల్లే మీ ప్రయాణాలు సాఫీగా సాగుతున్నాయంటే వీరు ఎలా కాదనగలరు. అప్పుడు మహిమెవరికి చెందుతుంది? ఆలోచించాలి. మహిమ క్రీస్తుకా లేక లోకాచారాలకా? జవాబివ్వగలరా? ఏమీ లేని వారిని 'లోకంలో' ఉన్నత స్థానానికి తీసుకెళ్లిన యేసుని విడచి లోకాన్ని వెంటాడుట ఎంత దౌర్భాగ్యం! యేసుపై అట్టి వారికి అపనమ్మిక ఏర్పడి లోకాన్ని వెంటాడుతున్నారని భావించాలా? వీరిని కడవరకూ యేసుక్రీస్తుప్రభువు కాపాడలేరా? నమ్మిన యేసునే వంచించుట కాదాయిది?! దేవుని ఎవరైనా మోసగించగలరా? లేరు సుమా! అందుకే అట్టి వారికి తదుపరి కాలంలో అనేక కష్టనష్టాలు సంభవించుట చూస్తుంటాం. దానిక్కారణం 'రక్షకుడైన యేసుని' విడచి 'లోకాన్ని' వెంటాడుటయే. క్రైస్తవనాడు పాఠకులు అట్టి వారిని నిలబెట్టి ప్రశ్నించి సరిచేయాలి. అదే మనకు ఆశీర్వాదకారణాల్లో ఒకటి కావాలి. ఒకరిని హెచ్చించువాడను, తగ్గించువాడను నేనే అన్న దేవుని మాట ఎల్లప్పుడు అట్టివారికి గుర్తుచేయాలి. వాక్యాన్ని మాత్రమే ఆచరణలో చూపాలి. అప్పుడే మనవల్ల 'మహిమ' దేవునికే చెందుతుంది. అందుకు 'దేవునికి స్తోత్రము'.

(ఇది మునుపటిదే పాఠకుల కోరికపై మరలా ఇవ్వడమైనది.)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి" ★

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బ్రదర్ వై.లీలా రవిరాజు

బైబిల్ / దేవుని మాట × సైన్స్ శాస్త్రజ్ఞుల / మాట



**మీ దేశమునకు వర్షము, అనగా తొలకరివానను, కడవరివానను దాని దాని కాలమున కురిపించెదను. అందువలన నీవు 'నీ' ధాన్యమును, 'నీ' ద్రాక్షారసమును 'నీ' నూనెను కూర్చుకుందువు. మరియు 'నీవు' తిని తృప్తి పొందునట్లు 'నీ' పశువుల 'నీ' చేలయందు గడ్డి మొలిపించెదను. ★**

భూమి బహుగా ఫలించి మానవజాతి మనుగడ సాగాలంటే ఎలా జీవించాలో దేవుని మాటలలో మునుపటి 'క్రైస్తవనాడు'లో చూసారు. దేవుడు తన పిల్లలైన మనకోసం, మనుగడకోసం బహుజాగ్రత్తలు తీసుకున్నట్లు బైబిలునందున్న అనేక వచనాలు ధ్యానించుట వలన తెలుస్తూ మనల్ని అబ్బురపరుస్తుంటాయి. ఎందుకు దేవునికి మనపై అంత ప్రేమ? ఆయన మనందరికి తండ్రి కాబట్టి. దేవుని ఆజ్ఞలు ధ్యానిస్తూ మన బ్రతుకులు పండించుకుంటే మన బ్రతుకులెలా ఆనందంగా సాగుతాయో లేఖనంలో చూశారు. ఆ లేఖనంలో 'నీ' ధాన్యము, 'నీ' ద్రాక్షారసము, 'నీ' నూనె, 'నీవు' తిని తృప్తి పొందుదువు. 'నీ' చేలయందు, 'నీ' పశువులకు గడ్డి మొలిపించెదనని వ్రాయబడింది. ఎంత గొప్ప ఆశీర్వాదం దేవుడు మనకు ఇస్తున్నారు. పొందుటకు ఇష్టపడువారే ఆయన పిల్లలు. పై లేఖనంలో అంతటా 'నీ' అని వ్రాయబడింది. అనగా మనదైనదాన్నే మనం అనుభవించాలి. పరుల భూమి, పంట కాకూడదని దేవుని వాక్యం చెప్తుంది. మన ఆలోచనలు కూడా 'మా' అన్నమే మేము తిందుము, 'మా' వస్త్రాలే మేము కట్టుకొందుము. 'నీ పేరు' (దేవుని) పెట్టి మా నిందలు తీసివేయుమని దేవునితో చెప్పువారికి ఆయన ఆశీర్వాదం బహువేగంగా లభించునని తెలుస్తుంది. నేటి దినాలలో ఎందరు పై విధంగా సొంత వాటినే అనుభవిస్తున్నారు. ఇతరుల సొమ్మును ఆస్తులను ఎలాగైనా తమ వాటిగా చేసుకొనుటకు ఇష్టపడువారు అనేక చోట్ల కనబడ్తుంటారు. అందువల్లే సమాజంలో శాంతి భద్రతలు కరువగుచున్నాయని మనకు తెలుసు. దేవుని మాటలయందు భయభక్తులతో జీవిస్తే భూమిపై మన బ్రతుకుకాలమంతా సుఖసంతోషాలకు లోటేం వుంటుంది! మనమలా జీవిస్తే భూమి తన ఫలాన్ని మనకు తప్పక ఇస్తుందని దేవుని వాక్యం చెప్తుంది. దేవుని ఆజ్ఞను తూ.చ. తప్పకుండా భూమి తన చుట్టూ తాను తిరుగుటలో కాని, సూర్యునిచుట్టూ తిరుగుటలో కాని, ఎక్కడా క్రమం తప్పినట్లు లేదు. దేవుని ఆజ్ఞను పాటిస్తూ భూమి దేవుని ఘనంగా స్తుతిస్తుంది. మరి మనమో? ప్రతిక్షణం దేవుని ఆజ్ఞలను మీరుతూనే ఉంటున్నామేమో! అందును బట్టియే మానవ జీవితాలలో అశాంతి పెరుగుతుందేమో? మనల్ని మనమే లేఖనం ప్రకారం పరీక్షించుకుంటూ సరిచేసుకుందాం. భూమి దేవుని ఆజ్ఞను పాటిస్తున్నట్లు తద్వారా దేవుని ఆశీర్వాదాలు పొందుచున్నట్లు లేఖన భాగంలో చూద్దామా...

**ఎట్లనగా, భూమి తనమీద తరచుగా కురియు వర్షమును త్రాగి యెవరి కొరకు (మనకొరకే) వ్యవసాయము చేయబడునో వారికనుకూలమైన పైరులను ఫలించుచు దేవుని ఆశీర్వచనము పొందును. ★**

పై లేఖనం చదివారుగా.. ఎంతో ఆశ్చర్యం కలిగించుట లేదా? ఆలోచించండి! ఎందుకు భూమికి అంత శ్రద్ధ మనపై అన్పిస్తుంది కదూ. శ్రద్ధ భూమిది కాదు ప్రియులారా, మనందరి తండ్రియైన దేవాది దేవునిది. ఆయనకు మనపై ఉన్న అపార ప్రేమకు పరాకాష్ఠే పై అక్షరసత్యం. కాదనగల ఆధ్యాత్మిక వాదులెవరు? ఉండబోరు సుమా!

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ.

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 8885362270 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

*Online A/C : CHRISTAVANAADU, Current A/C* : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsha Nagar Branch, Visakhapatnam - 530 040
IFSC Code : ANDB1111396

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Call : 8885362270

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU, 18-441/5
Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili,
Old dairy farm (Po), Visakhapatnam - 530 040.
A.P., INDIA . Call : 9346960601 / 9490266640

christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in

# చాకిరేవు

-ఎడిటర్

## టి.వి.ల్లో ఘనమైన(?) బోధలు! లోకంలో సాక్ష్యంలేని బ్రతుకులు

**ఇది అనేక మంది బోధకుల ప్రస్తుత పరిస్థితి**

క్రైస్తవ విశ్వాసాన్ని గూర్చి బలపర్చే చానళ్లు తెలుగులో ఉండుట సంతోషమే! బోధకులూ ఎక్కువౌతున్నారు. ఇదీ సంతోషించదగ్గదే!! కాని విశ్వాసుల్ని 'డబ్బులడక్కుండా' బోధించేవారున్నారా?! అంటే లేరనే చెప్పాలి. వీరు బోధిస్తారట. అదీ వీరికి నచ్చినట్లు. వీరికి మాత్రం స్పాన్సర్ విశ్వాసులు చెయ్యాలట. ఇదేం చోద్యం. స్పాన్సర్‌షిప్ ఏమైనా తక్కువా అంటే కానేకాదు. ప్రతీప్రోగ్రాం వేల రూపాయాల్లోనే ఉంటుంది. విశ్వాసుల్లో అంత డబ్బుపెట్టగలిగినవారు, లేనివారూ ఉంటారుగా. ఉన్నవారు పెట్టగలరు. మరి లేనివారి సంగతో? లేకపోతే మానేస్తారు. అమాత్రానికే ఇలా వ్రాయాలా అని మీలో కొందరనుకోవచ్చు. అలా భావించేవారు గమనించాల్సింది ఒకటుంది. టి.వి.లో ఆయా బోధకులు స్పాన్సర్‌షిప్‌ను గూర్చి చెబుతున్నప్పుడు ప్రభువు మిమ్మును ప్రేరేపిస్తే అనో లేక ప్రేరేపించిన కొలదీ అంటుంటారు. ఇది చాలా ఆసంబద్ధమైన సంగతి. స్పాన్సర్ చేయలేని బీద విశ్వాసుల మనోభావాలు ఈ విషయంలో ఎంతో దెబ్బతింటున్నాయన్న చర్చలు వీరికి వినపడట్లేదా లేక వీరు వినపడనట్లు చెవులు మూసుకుంటున్నారా? ఆలోచించాలి. బీదలు ఇవ్వలేకపోతే వారిని ప్రభువు ప్రేరేపించనట్లా? టి.వి.లో కన్పడే ప్రతి బోధకుడు అంతో ఇంతో 'ఈ లోకంలో' సమకూర్చున్నవారే! కాదనగలవారెవ్వరు? వీళ్లేమో కూర్చుకుంటారు. టి.వి.లో వీళ్లను వీళ్లు హైలెట్ చేసుకుంటుంటారు. వీరి ప్రోగ్రాంలను మాత్రం ఇతరులు స్పాన్సర్ చెయ్యాలనుట ఏం భావ్యం? సాధారణంగా అందరు టి.వి.బోధకులు లోకంలో 'స్థిరపడిన' పాస్టర్లులేక మినిస్ట్రీల అధిపతులే. వీరిచే నడిపింపబడే విశ్వాసులుంటారుగా.. వాళ్లివ్వరా? ఇస్తారు. వీళ్లకేమో అవీకావాలి, ఇవీ కావాలి. ఏదీ వదలం అన్న చందాన వీరి ఆలోచనలుంటాయి. కొందరు టి.వి. బోధకులైతే బీదవాడు స్పాన్సర్ చేసాడు ఆశీర్వదించబడ్డాడు. నిరుద్యోగి స్పాన్సర్ చేసాడు ఉద్యోగం వచ్చిందని చెప్తుంటారు. విశ్వాసులూ! అలా వారు చెప్పే మోసకరమైన మాటలను నమ్మకండి. ఇలా చాలా చవుకబారు కబుర్లు చెప్తూ ఎందరో అమాయకులను ప్రలోభపెడ్తున్నారని అనేక ప్రాంత కాపర్లు వాపోతున్నారు. మా విశ్వాసులు వీళ్లకు పంపించేస్తున్నారు. అందువల్ల సంఘాల్లో కానుకలు తగ్గిపోతున్నాయి. తద్వారా మా సేవ కుంటుబడుతుందని వేదన కూడా చెందుతున్నారన్న చర్చలు ఆంధ్రా అంతటా జరుగుతున్నాయి. టి.వి.బోధకుల మాటల్లో అనేక చోద్యాలు కన్పడుతుంటాయి. అవెలా ఉంటాయంటే... మా సంఘానికి వచ్చి కానుకిస్తానని, ప్రోగ్రాంని స్పాన్సర్ చేస్తానని ప్రార్థిస్తే ఉద్యోగం వచ్చిందని చెప్తుంటారు. యేసుని ప్రార్థిస్తే ఉద్యోగం వచ్చిందని మాత్రం చెప్పరు. ఇలా ఉంటాయి అత్యాశాపరుల ధుర్భోధలు. మీరు ఇప్పటికెన్నిసార్లో వినే ఉంటారు. వీరి ఆధ్వర్యంలో నడిపింపబడే సంఘం పేరునే ప్రఖ్యాతిపరచుటకు సాయశక్తులా ప్రయత్నిస్తుంటారు. అంతే గాని అందర్ని నడిపే దేవుడే గొప్పవారని చెప్పుట, దేవునివైపు వ్యక్తుల్ని తిప్పుట కన్పడట్లే! విశ్వాసులను దేవునిని మాత్రమే ఘనపర్చువారిగా మార్చేదెప్పుడు? ఆలోచించాలి. ప్రసంగం అరగంట. అందులో అత్యధిక సమయం వీరిని గూర్చి, వీరి ప్రజ్ఞాపాటవాల్ని గూర్చి చెప్పుటకే అధిక సమయం కేటాయించుట చూస్తున్నాం. ఇక మిగిలిన ఆ కొంత సమయం కూడా లోకచర్చలతో కూడిన కథలు, కథనాలు, పనికిమాలిన ఉపమానాలు నిండుకొని వాక్యాన్ని వెనక్కి నెట్టివేయుట కూడా చూస్తున్నాం. ఇది దేవునిలో భ్రష్టత్వం. అందరూ అలాగని కాదుగాని కొందరు టి.వి. బోధకులు వాక్యానికి ప్రాముఖ్యతనిస్తూ చెబుతున్నారు. ఇది హర్షించదగిన పరిణామం. ఈ మంచి చెడులను బేరీజు వేస్తూ దేవునిలో

# టి.వి. బోధకుల దాడిలో..!

## విశ్వాసులు ఎదిగేదెప్పుడు?!

ఎదుగుటకు వ్యక్తుల్లోనైనా, విశ్వాసుల్లోనైనా ఎందరికి లేఖనావగాహనుంటుంది. అనేకమందిలో లేఖనాలయందు అవగాహన ఉండదు. కాబట్టి ఆయా బోధకులు ఏం బోధించినా అదే నిజమని నమ్మి వాటిని గుడ్డిగా అనుసరిస్తున్నవారు కూడా ఉంటారు. అందువల్ల స్వప్రయోజనాలను ఆశించి ధుర్భోధలు బోధించే బోధకుల మాటలను నమ్మి అమాయకులైన అనేకమంది మోసపోతూ తమ కష్టార్జితాన్ని పోగొట్టుకొంటున్నారని వినికిడి. లేఖన పండితులైతే ఇట్టి బోధకుల్ని గూర్చి చెప్తూ... వీరి బోధలను నమ్మేవారు ప్రభువన్నట్లు గుడ్డివాడు గుడ్డివాడికి త్రోవచూపితే ఇద్దరు గుంటలో పడతారన్న లేఖనం గుర్తుచేస్తున్నారు. కాబట్టి ఇకపై అందరూ ఎరిగేందుకు **"ప్రతి బోధకుని బోధలను లేఖనాల ప్రకారం సరిచూస్తూ సామాన్యులకు సహితం అర్థమైయేట్లు వివరించ సంకల్పించాం. ఆయా బోధకుల ఫోటోలు, వారు ఛానల్లో బోధించే సమయం స్పష్టంగా ఇస్తూ వారి తప్పులను ఖండిస్తూ వివరిస్తాం."** అవి చదివి విశ్వాసులు దేవునిలో అనగా వాక్యంలో మాత్రమే బలపడి అట్టి ధుర్భోధకుల ఆటకట్టించాలి. వారిని వారి ధుర్భోధల్ని నిలబెట్టి ప్రశ్నించండి. అందుకు క్రైస్తవనాడు మీకెప్పుడు తగు సహాయం అందిస్తుంది. **"క్రైస్తవనాడు పాఠకులు ధుర్భోధకుల్ని ఎదిరించే క్రీస్తు పరిచారకులవాలన్నదే మా ఆకాంక్ష."** ఆంధ్రా అంతటా క్రైస్తవనాడుకు ఇప్పటికే ఎందరో అట్టివారు గలరు. ఇకపై మార్చి నెల నుంచి వరుసగా మన క్రైస్తవనాడులో వాటి వివరాలు, ఆయా బోధకుల ప్రజ్ఞాపాటవాలు, లోకచతురోక్తులతో అధికసమయం వారెలా వ్యర్థం చేస్తూ తమ పబ్బం గడుపుకొంటున్నారో చదవండి. దేవునికోసం మాత్రమే బ్రతకండి. మీ గురించి మీరే ప్రార్థించుకొనుట అలవర్చుకోండి. మీ ప్రార్థన దేవుడు తప్పక వింటారు. ఆయనకెటువంటి పక్షపాతం లేదని గ్రహించండి. ఎవరో ప్రార్థిస్తారని తద్వారా మీకేదో అయిపోతుందన్న భ్రమలో జీవించకండి. మీరు ప్రార్థన కోరే సమయానికి ఆ బోధకుడు లభ్యంకాకపోతే మిమ్మల్నెవరు కాపాడతారు? ఆలోచించండి. అందువల్ల మీరు అనుకున్న సమయమేదైనా, ప్రార్థించే అవసరమేదైనా, వినే దేవునినే మనం కలిగి ఉన్నామన్న సంగతి ప్రతిక్షణం గుర్తుంచుకోండి. ప్రార్థనకు జవాబిచ్చుట దేవుని ఇష్టం. మనకు ఏవి అవసరమో అవి మాత్రమే ఇచ్చే వారే మన కన్నతండ్రియైన దేవుడు. ప్రార్థించడం మీకు రాదనుకోకండి. మన హృదయాంతరంగాల్ని ఎరిగి మనల్ని గూర్చి ప్రార్థించి మనకు అవసరమైనవి తన ఇష్టప్రకారం ఇచ్చే దైవ కుమారుడైన క్రీస్తే మనకు తోడు. దేవుని కుమారుడైన యేసుక్రీస్తు ప్రభువే మన కోసం దేవుని నిరంతరం వేడుతున్నారని లేఖనాలయందు చూడగలుగుతున్నాం. కాబట్టి లేఖనాలను నమ్మండి. లేఖనాలయందు మాత్రమే బలపడండి.




రెవ.ఎ.ఆర్.స్టీవెన్‌సన్

సువార్త సంగీత పండుగలు

తేదీలు : 2015 మే 11,12

యలమంచిలి

కాలేజీ గ్రౌండ్స్, విశాఖ జిల్లా.

కన్వీనర్
పాస్టర్ కింగ్ సాల్మన్

ముఖ్య ప్రసంగీకులు : డా.బి.డేవిడ్ కిరణ్ కుమార్ గారు

'క్రైస్ట్ సాల్వేషన్ చర్చ్', అడ్డురోడ్డు, విశాఖ జిల్లా.

క్రైస్తవులకు, సీనియర్ సిటిజన్స్‌కు రుణములపై ప్రత్యేక రాయితీ!

అమృత వర్షిణి మ్యాక్స్ లిమిటెడ్

సేవింగ్స్ & క్రెడిట్ సొసైటీ

మరిన్ని వివరములకు సంప్రదించండి.
ఫోన్ : 0891-6002999



డైరెక్టర్
సిహెచ్. ప్రభాకర్

అమృతవర్షిణి

మ్యూచువల్లి ఎయిడెడ్ కో - ఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

రిజిస్టర్డ్ నెం. AMC/VSP/DCO 2012/3008 ఫోన్ : 0891-6002999

- మెంబర్లుగా చేర్చుకోబడును.
- డిపాజిట్లు స్వీకరించబడును.
- డిపాజిట్లపై నెలసరి ఆదాయం/
- పెన్షన్ పొందవచ్చును.
- డిపాజిట్లపై, భూములపై, బంగారు ఆభరణములపై రుణాలు ఇవ్వబడును.

| కాలం | వడ్డీ (%) |
|---|---|
| 12 నెలలు | 12 % |
| 24 నెలలు | 13 % |
| 36 నెలలు | 13.5 % |
| 48 నెలలు | 14 % |
| 60 నెలలు | 15 % |

సంప్రదించండి : ఆఫీస్ : ఫ్లాట్ నెం. 401, బొచ్చా స్క్వేర్. 5వ, అంతస్తు, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం. ఫోన్ : 0891-6002999



బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్భోధకులకు చెక్ పెట్టే....?! అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

## మాటల్లో... చేతల్లో...

# దేవునిదే ప్రథమస్థానం కావాలి

**నేను మరి యెక్కువగా నిన్ను కీర్తింతును. నీ నీతిని నీ రక్షణను నా నోరు దినమెల్ల వివరించును అవి నాకు ఎన్న శక్యము కావు. ప్రభువైన యెహోవా యొక్క బలవత్కార్యములను బట్టి నేను మొదలుపెట్టెదను. నీ నీతిని మాత్రమే నేను వర్ణించెదను. దేవా, బాల్యమునుండి నీవు నాకు బోధించుచు వచ్చితివి. ఇంతవరకు నీ ఆశ్చర్యకార్యములు నేను తెలుపుచునే వచ్చితిని. దేవా, వచ్చుతరమునకు నీ బాహుబలమును గూర్చియు పుట్టబోవు వారికందరికి నీ శౌర్యమును గూర్చియు నేను తెలియజెప్పునట్లు తలనెరసి వృద్ధునైయుండు వరకు నన్ను విడువకుము. దేవా నీ నీతి మహాకాశమంత ఉన్నతమైనది.** ★

పై వాక్యభాగ మంతటిలో కూడా దేవుని గూర్చి మాత్రమే పొగడాలని గ్రహించగలం. దేవుని బలమును, శక్తిని,శౌర్యమును తదితర మహాకార్యములను గురించి మాత్రమే కీర్తించాలి. వాటిని గుర్చి మాత్రమే వివరించాలి. మనం దేవుని గురించి ఇతరులకు చెప్పాలనుకున్నప్పుడు మొదటగా ఆయన గురించి మాత్రమే మాట్లాడాలి. మొదలుపెట్టడమే ఆయనను గురించైయుండాలి. ఈ విషయం వాక్యం ఖండితంగా చెబుతుంది. కావున మీరెలా దేవుని గురించి ఇతరులకు వివరిస్తున్నారో జాగ్రత్తగా చూసుకోండి. మీ గురించి చెప్పుటతోను, మీకు జరిగించిన 'సామాన్యమైన' కార్యాలతోను మొదలుపెట్టకండి. ఇతరులు దేవున్నెలా భావించినా మనకనవసరం. వారికెలా తెలుసో అలానే దేవున్నెరుగుతారు. కానీ మనకు దేవుడంటే ఎవరో తెలుసుగా! ఆయన శక్తి సామర్థ్యాలేంటో కూడా మనకు తెలుసు. కాబట్టి వాటిని వివరించాలి. వాటివలన మాత్రమే వారు దేవుని గురించి సంపూర్ణంగా తెల్సుకోగలరు. మనకు దేవుని గురించి తెలియజేసే మహోత్కృష్ట గ్రంథమే బైబిలు. బైబిలు ద్వారా మాత్రమే మనం దేవున్ని సంపూర్ణంగా ఎరుగగలం. అందువల్ల మనం దినదినం ఎరుగుతూ దాన్నిబట్టి ఆయన్ను స్తుతిస్తూండాలి. మనమెరిగిందాన్ని ఇతరులకు తెలుపుతుండాలి. ఆయనతోనే మొదలుపెట్టాలి. ఆయనతోనే ముగిస్తుండాలి. ఆయన్ను గురించి వివరించుటకే మనకున్న ఈ జీవితం సరిపోదని నాకనిపిస్తుంది. ఎందుకంటే పై వాక్యంలో దేవుని నీతిని, కార్యములను గురించి మాత్రమే వివరించాలని చదివాం. ఆయన నీతి ఎంతుందని వ్రాయబడింది? మహాకాశమంత ఉన్నతమైనదని ఉంది కదా! ప్రియులారా, ఇప్పుడాలోచించండి. మహాకాశమంత ఉన్నతమైన నీతిని మనం ఎంతసేపట్లో, ఎన్నిరోజుల్లో, ఎన్ని సంవత్సరాల్లో వర్ణింపగలం? ఇతరులకు తెలుపగలం? మనం మనజీవితమంతా ఆయన్ను గురించి మాత్రమే వర్ణిస్తూ, ఇతరులకు వివరిస్తుంటే ఆయనే మనకు తగుమహిమను దయచేయగలరు. ఇది ఆయనకు తగును. ప్రభువైన యేసుక్రీస్తు చేసి చూపిన, మనకు ఉంచిపోయిన మాదిరి అదే. ఆమాదిరే ఆయన శిష్యులు అనుసరించి చూపారు. మనమూ అలాగునే చేయబద్ధులం. ఆయన శిష్యులు ఆలాగున చేయుటవల్లే నేటివరకూ వారి పేర్లూ, వారు చేసిన కార్యాలు మహిమకు పాత్రమైనవి. భూమిపై బైబిలున్నంతవరకూ వారికట్టి మహిమనిచ్చిన దేవునికి స్తోత్రము. అట్టి మహిమనే దేవుడు మనకు ఇస్తారు. ఆయనకెట్టి పక్షపాతమును లేదు. అది గ్రహించి మన బ్రతుకుల్ని దేవునిలో అనగా వాక్యంలో మరెక్కువ బలపర్చుకొనుట కిష్టపడదాం. దేవుడిచ్చు మహిమను పొందుతూ ఆ మహిమతో అనేకులను దేవునియొద్దకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిద్దాం. అందుకు మనకు సహాయకుడు దేవుడే. అది దేవుని చిత్తం. గ్రహించి ఆచరణలో పెట్టుట మాత్రం మానవులమైన మనపై విడిచిపెట్టారు దేవుడు. జాగ్రత్త సుమా!

**ఆయన పరిశుద్ధమైన "జ్ఞాపకార్థ" "నామమును" బట్టి ఆయనను స్తుతించుడి.** ★

దేవుని ఘనపరచుటకును, ప్రార్థించుటకును మనకోసం ఆయనకో నామముండాలి. కాబట్టి దేవుడు యేసుక్రీస్తుని గురించి చెబుతూ నా నామము ఆయనకు పెట్టబడియున్నది అన్నారు. ఆయన నామము పరిశుద్ధమైనది, పూజింపదగినదనియు లేఖనంలో మరోచోట చూడగలం. అందువల్ల అనేకుల్లో ఆయన్ను జ్ఞాపకం చేసుకొనుటకు ఇవ్వబడిన నామమే 'యేసు' అని గ్రహించాలి. కాబట్టి మనం ఆయన్ను గుర్తుచేసుకొనుటకు ఇవ్వబడిన నామమును బట్టియే ఆయన్ను స్తుతించాలని లేఖనం ఖండితంగా చెబుతుంది. యేసే క్రీస్తుగా లేపబడి, లోకానికి యేసుక్రీస్తు అందరికి ప్రభువుగా ప్రకటింపబడుచున్నారు. మీరు ప్రకటిస్తున్నారా? లేదా? ప్రకటించాలి సుమా!!

## ఏప్రిల్...నాడు!

History...'APRIL'!

**29 ఏప్రిల్**

❖ క్రీ.శ. 1945 రెండో ప్రపంచయుద్ధం – ఇటలీలోని జర్మనీ సైన్యం అమెరికా, రష్యా, బ్రిటన్ తదితర దేశాల నేతృత్వంలోని సంకీర్ణ సైన్యానికి బేషరతుగా లొంగిపోయింది. దీనితో పరాజయం పరిపూర్ణమనుకున్న హిట్లర్ మనసులో ఏం ఆలోచించుకున్నాడో ఏమో... అప్పటికి చాలా ఏళ్లుగా సన్నిహితంగా ఉంటున్న ఇవాబ్రౌన్‌ను పెళ్లిచేసుకున్నాడు. తన ఆస్తులన్నీ పార్టీకి చెందాలని ఆఖరి విల్లు, పొలిటికల్ టెస్టిమెంట్లు చేయించాడు. తాను ఎలా ఆత్మహత్య చేసుకోవాలో సూచించామని వ్యక్తిగత వైద్యుడు వెర్నర్ హాస్సేను అడగ్గా సైనేడ్ (విషం) తీసుకుని, తలపై తుపాకీతో కాల్చుకోవాల్సిందిగా అతను సూచించాడు. ఆ సలహా మేకు జర్మనీ డెత్‌స్క్వాడ్ 'ఎస్సెస్' నుంచి సైనేడ్ క్యాప్స్యూల్స్ తెప్పించాడు.

**30 ఏప్రిల్**

❖ క్రీ.శ. 1945లో జర్మనీ నియంత హిట్లర్ మరణం. తన ఆత్మహత్యకు ముందు రోజే అన్ని ఏర్పాట్లూ చేసుకొన్న హిట్లర్ ఆ రోజు మధ్యాహ్నం తన సన్నిహితుడు గోబెల్స్, వ్యక్తిగత కార్యదర్శి బోర్మన్ తదితరులతో కలిసి మధ్యాహ్నభోజనం చేశాడు. రెండున్నరకు భార్య ఇవాబ్రౌన్‌తో కలిసి తన స్టడీరూంలోకి వెళ్ళాడు. మిగిలిన వారంతా విచారవదనాలతో అక్కడే కూర్చుండిపోయారు. మూడున్నరకు... ఆ గదిలోంచి తుపాకీ పేలిన శబ్దం వినిపించింది. కొద్ది నిమిషాల అనంతరం గోబెల్స్, బోర్మన్ లోపలకి వెళ్లారు. ముందుగా సైనేడ్ తీసుకుని, ఆపై 7.65mm పిస్టల్‌తో కాల్చుకుని చనిపోయిన హిట్లర్ ఒక సోఫాలో ఒరిగిపోయి కలిపించాడు. ఇవాబ్రౌన్ మృతదేహం మీద ఎలాంటి తూటా గాయాలూ లేవు. ఆమె విషయం తాగి మరణించింది. హిట్లర్ మరణించినట్టు జర్మన్ రేడియో మే ఒకటో తేదీన ప్రపంచానికి ప్రకటించింది.

**<u>లోకోక్తులు</u> : చెడు దృక్పథం ఉన్న వ్యక్తి ఏదైనా చేయాలనుకున్నప్పుడు ఈ లోకంలోని ఏదీ సాయపడదు. అలాగే మంచి దృక్పథం ఉన్న వ్యక్తిని సాధించనీయకుండా ఈ లోకంలో ఏదీ ఆపలేదు - థామన్ జెపర్సన్.**

**మనిషి చనిపోయిన తరువాత నిలిచేదే నిజమైన కీర్తి. చితిమంటలు ఆరిన తరువాత కీర్తి జ్యోతులు వెలుగుతాయి**

**- విలియం హాజిలిట్**

# అధ్యక్షుడు, సంఘపెద్ద, సంఘనాయకులు... పేరేదైతేనేం... ఇలా ఉండరాదు!

❑ సంఘ సొమ్ములు దొంగలెక్కలతో, కమీషన్లతో దోచుకొనువారిగా ❑ ఇద్దరు ముగ్గురు లేక పెళ్లాలు గలవారిగా ❑ భార్యను విడచిన వారిగా ❑ మోసగాళ్లుగా, బైబిలు జ్ఞానమెరుగనివారుగా ❑ బైబిల్లో గల విషయాలెరుగని పిల్లలు గలవారిగా
❑ లోకస్థులు తమ బతుకులను ఎరుగకున్నా...కనీసం ఉంటున్న వీధిలోనైనా మంచి సాక్ష్యంలేకున్నవారిగా
❑ 'కుటుంబం' దేవునిలో సాక్షులుగా కనబడని విధంగా ❑ మా బతుకులు ఇలా బతుకుతున్నాం అని లోకానికి నిర్భయంగా చెప్పలేనివారిగా ❑ మన ప్రభువైన యేసుక్రీస్తు వారిని తమ పరిధిలోనున్న వారికైనా ప్రకటింపనివారుగా

**పైకోవకు చెందినవారు ఎలా ఉండాలన్నదానిగూర్చి అనేక సంగతులు దేవుని వాక్యంలో చూడగలం. బైబిల్లో వాటిని చదివి గ్రహించి ఎరుగుటే ఆశీర్వాదం. దేవుని తీర్పు వాక్యాన్ని బట్టియే ఉంటుంది. తీర్పులోనికి అట్టివారు రాకూడదన్న కోరికే ఈ వివరణ. అందరూ దేవుని వాక్యంలో తమ బ్రతుకులను సరిచేసుకొని తీర్చిదిద్దుకోవాలన్నదే వాక్యప్రేమికుల ఆకాంక్ష. దాన్నే క్రైస్తవనాడు మరోసారి ఈ విధాన గుర్తుచేస్తోంది. - బ్రదర్ వైకెయార్**

# నాయకత్వపు విలువలు



బిషప్.ఎం.ఎ.పాల్

నిస్సహాయమైన, నిరీక్షణలేని గందరగోళ పరిస్థితిల్లో ఉన్న ప్రపంచములో మనం జీవిస్తున్నాము. దినదినానికి నైతిక విలువలు దిగజారిపోతున్నాయి. జీవితములోని ప్రతిరంగములోను నాయకత్వపు లోటు హెచ్చుగా ఉన్నది. ఏ సమాజమైతే లోకరీతిలో స్థాపింపబడి లోకానుసారముగా కట్టబడుతుందో ఆ సమాజము తప్పకుండా శిధిలమైపోతుంది. గొప్ప సామ్రాజ్యాలైన ఐగుప్తు బబులోను మరియు రోమా సామ్రాజ్యాలు ఎన్నో తరాలు నిలిచియుండునట్లు గొప్ప ఆశయాలతో నిర్మింపబడినప్పటికి విచారకరమైన విషయమేమంటే అవికూడా అదృశ్యమై పోయినవి. జ్ఞాపకముంచుకొనదగిన విశేషాలేమీ మిగల్చకుండానే పూర్తిగా నాశనమైపోయినవి. కాని, స్థిరమైన రాజ్యము, మరియు అత్యున్నతమైన సార్వభౌమాధికారములు కలిగియున్న నాయకుడైన ప్రభువైన యేసు క్రీస్తు మనకున్నాడు.

యేసు క్రీస్తు రాజుగాను, నాయకునిగాను జన్మించెను. నాయకత్వమును గూర్చిన అద్భుతమైన పాఠములను క్రీస్తు యేసు యొక్క జీవితము నుండి నేర్చుకొనగలము. అపొస్తలుడైన పౌలు ఫిలిప్పి 2: 5-11లో క్రీస్తు తన్ను తాను తగ్గించుకొనే తత్వమును సేవకునిగా ఆయన పాత్ర యొక్క స్వభావమును, శైలిని ప్రత్యక్షపరిచాడు. ఇక్కడ క్రీస్తు ఏవిధముగా పరలోక మహిమను విడచి ప్రజలకు సేవ చేయుటకు ఒక సేవకుని బాధ్యతను తన మీద వేసుకొనిన విధానమును బట్టి తండ్రియైన దేవుడు భూమి మీదను, పరలోకములోను కూడా అత్యున్నత స్థానమునకు ఆయనను హెచ్చించెను. అదేమనగా ప్రతిమోకాలు ఆయన నామమున వంగునట్లును, ప్రతినాలుక యేసు ప్రభువని ఒప్పుకొనునట్లును హెచ్చించెను. సేవకుని స్థానమునుండి హెచ్చించ బడుటకు మూలము తగ్గించుకొనే తత్వమని మనము గ్రహించగలము. ఇచ్చట సేవకుడు, నాయకుడు అను రెండు విధములైన స్వభావములను చూచుచున్నాము. సమర్ధుడైన నాయకుడుగా ఉండవలెనంటే సేవకునిగా ఉండుట నేర్చుకోవాలి.

అధికారమును ఆశించుట ద్వారా అనేకసార్లు మనము ఇతరుల మనస్సును నొప్పించవచ్చు. అన్యులు కూడా అజ్ఞానము చేత ఇతరులపై తమ అధికారమును ఉపయోగించుదురు. లేఖనమందలి యేసు బోధలు నాయకుడు సేవకునిగా ఉండాలని తేటపరుచుచున్నవి. స్వయంగా యేసుక్రీస్తు కూడా ఈ లోకమునకు మనుష్యులకు సేవచేయుటకేగాని, సేవ చేయించు కొనుటకు రాలేదు. మార్కు 10:45 లో మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదుగాని పరిచారము చేయుటకును, అందరికొరకు తన ప్రాణము అర్పించుటకు వచ్చెనని సెలవిచ్చాడు.

ధర్మశాస్త్రప్రవీణుడు, సెన్‌హెడ్రీన్ సభలో అధికారముగల ప్రసిద్ధిచెందిన నాయకుడునైన పౌలు తిరిగి లేచిన క్రీస్తు చేత సంధింపబడిన తరువాత అతని జీవితము పూర్తిగా రూపాంతరము చెందినది. మూడు సంవత్సరములు అరేబియా దేశములో ఉండి విజయవంతమైన జీవితమునకు రహస్యాన్ని మరియు ప్రభువైన యేసు క్రీస్తు యొక్క నమ్మకమైన శిష్యుడుగా ఉండుటకు నేర్చుకొనెను. తాను యేసుక్రీస్తు యొక్క "డ్యూలాస్" అని వ్యాఖ్యానించెను. ఒక బానిసకు ప్రత్యేకమైన హక్కులు కాని, ఆధిక్యతలు కాని ఉండవు. అతడు తన యజమాని ఆజ్ఞలకు విధేయత చూపవలసినదే. ఇతరులను ప్రభావితము చేయగల ప్రతిభావంతమైన నాయకత్వము లోబడుట అనే మాదిరి ద్వారానే చూపించగలము. (పిలిప్పి 3:17) సహోదరులారా, మీరు నన్ను పోలి నడుచుకొనుడి, మేము మీకు మాదిరియై యున్న ప్రకారము నడుచు కొను వారిని గురిపెట్టి చూడుడి. అందుచేత పౌలు తీతుకు మాదిరి కరమైన మంచి పనులు చేయవలెనని హెచ్చరించెను.

తీతు 2:7 "పరపక్షమందుడువాడు మనలను గూర్చి చెడుమాట యేదియు చెప్పనేరక సిగ్గు పడునట్లు అన్నిటి యందు నిన్ను నీవే సత్కార్యములు విషయమై మదిరిగా కనబరుచుకొనుము. నీ ఉపదేశము మోసములేనిదిగాను మాన్యమైనది గాను నిరాక్షేపమైన హిత వాక్యముతో కూడినదిగాను ఉండవలెను'. పౌలు ఇట్టి సలహానిచ్చి పెద్దలను ఏర్పాటు చేయుటకు తీతును క్రేతులో విడిచి పెట్టెను.

తీతుకు 1:5 "నేను నీ కాజ్ఞాపించిన ప్రకారము నీవు లోపముగా ఉన్న వాటిని దిద్ది, ప్రతి పట్టణములోను పెద్దలను నియమించుట నిమిత్తమే నేను క్రేతులో నిన్ను విడిచి వచ్చితిని". ఎందుకనగా క్రేతునందలి సంఘములో ఎటువంటి లోపములు కలిగియున్నదో ఈ క్రింది వచనములు ద్వారా మనము గ్రహించగలము. (తీతు 1:10-12). దేవుని ఎరుగుదమని వారు చెప్పుచుందురు గాని, అసహ్యులను, అవిధేయులను ప్రతి సత్కారము విషయము భ్రష్టులునైయుండి, తమ క్రియలవలన ఆయనను ఎరుగమన్నట్టున్నారు. (తీతు 1:16). ఇట్టి జనుల మధ్య తీతు నాయకత్వము వారిని ప్రభావితము చేసి అచ్చటి సేనను స్థిరపరచెను.

**<u>నాయకునికుండవలసిన అర్హతలు:</u>**

ఒకడు శిష్యుడు కాకుండా నాయకుడు కాలేడు. ఒక నాయకుడు యధార్ధవంతుడై యుండాలి. దర్శనము కలవాడై యుండాలి. (సామెతలు 29:18)

సామెతలు 28: 18"యదార్ధముగా ప్రవర్తించువాడు రక్షింపబడును. మూర్ఖప్రవర్తన గలవాడు హటాత్తుగా పడిపోవును". నాయకుడు దేవుని యొక్క ఉద్దేశ్యమును, ప్రణాళికను ఎరిగినవాడై విధేయతకలవాడై యుండాలి. ఇతడు పాపముతోను, లోకముతోను, ఎన్నడూ రాజీపడనివాడై యుండాలి. భవిష్యత్తును గూర్చి సరియైన గ్రహింపు కలిగి, ప్రణాళికబద్దంగా జీవించె వాడై యుండాలి. ఎటువంటి భాద్యతనైన స్వీకరించువాడై యుండాలి. పరిపక్వమైన స్థితికలవాడై యుండాలి.

మరి ముఖ్యముగా నాయకుడు కాపరి హృదయమును కలిగిన వాడై వాక్యమును భోధించగల సమర్ధుడై యుండవలెను. అతడు తన కుటుంబ వ్యవహారములను, సేవాభారాన్ని సమర్ధవంతముగా నిర్వహిస్తూ తన మాదిరికరమైన జీవితము ద్వారా ఇతరులను నడిపించలగాలి. ఇతరులను నడిపించవలెనంటే నాయకుడు ప్రతిభావంతుడుగాను, అధికారముతో కూడిన జయ జీవతము కలిగి ఏ విషయమునందును రాజీపడనివాడుగా ఉండవలెను. (తీతు 1:5-9).

ఇటువంటి దైవిక నాయకత్వపు ఆవశ్యకత ఈనాడు ఎంతో ఉంది. తన ప్రజలను సరియైన మార్గములో నడిపించుటకై సమర్ధులైన నాయకుల కొరకు దేవుడు వెదుకుచున్నాడు.

యిర్మియా 23:3,4"మరియు నేను వాటిని తోలివేసిన దేశములన్నిటిలో నుండి నా గొర్రెల శేషమును సమకూర్చి తమ దొడ్లకు వాటిని రప్పించెదను. అవి అభివృద్ధిపొంది విస్తరించును. ఇక మీదట అవి భయపడకుండను బెదిరిపోకుండను వాటిలో ఒకటైనను తప్పిపోకుండను వీరు నా గొర్రెలను మేపెదరు ఇదే యెహోవా వాక్కు".

ఈలాంటి దైవిక లక్షణములు గల నాయకులను దేవుడు లేపును గాక. ఆమెన్.

## విశాఖ క్రైస్తవ సంఘానికో ప్రత్యేక విజ్ఞప్తి


**మన దేశ క్షేమాభివృద్ధి కొరకు ప్రతి ఆదివారం ఆరాధనల్లో రెండు ప్రత్యేకమైన ప్రార్థనా విన్నపములు గుర్తుచేసుకోగలరు**

1) మన దేశమంతా దేవుని గూర్చిన జ్ఞానములోనికి రావాలని
2) ప్రభువు ఇచ్చిన ఆజ్ఞ - మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్త ప్రకటించబడాలని
3) భారతదేశ ఐకమత్యం కొరకు ప్రార్థన చేయండి

– బిషప్ ఎం.ఎ.పాల్

# తెలుసుకుందాం!

**★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును**



❖ మానవ మెదడులో 70 ఏళ్లకాలంలో కోటి కోట్ల బిట్స్ సమాచారం నిల్వచేయొచ్చు. ఇది ఐదు లక్షల బ్రిటానికా ఎన్‌సైక్లోపీడియాలకు సమానం.

❖ ఆడవాళ్లతో పోల్చితే మగవాళ్లు చిన్న అక్షరాలను బాగా చదవగలరు. పురుషులకంటే స్త్రీలు చిన్న శబ్దాలను బాగా వినగలరు.

❖ అమెరికా అధ్యక్షుల్లో గడ్డం ఉన్నవారంతా రిపబ్లికన్‌లే.

❖ కిల్లర్‌వేల్ నీటి ఉపరితలానికి వచ్చినప్పుడు దాని గుండె నిమిషానికి 60 సార్లు కొట్టుకుంటుంది. అదే అడుగుభాగాన ఆ రేటు నిమిషానికి 30.

❖ పందుల శరీరనిర్మాణం దృష్ట్యా అవి తల పూర్తిగా పైకెత్తి చూడడం అసాధ్యం.





❖ 'తనను తాను ఓ నాయకుడిగా భావించుకునే దురహంకార పూరిత దుందుడుకు పిల్లాడు'.... హిట్లర్ మూడో తరగతి చదువుతున్నప్పుడు అతని గురించి టీచర్ ఇచ్చిన రిపోర్ట్ ఇది.

❖ కుడిచేతి వాటం వాళ్ల కన్నా ఎడమచేతి వాటం వారు క్రీడల్లో చురుగ్గా ఉంటారు.

❖ పూర్తి గుడ్డిదైపోయిన ఊసరవెల్లి కూడా తన పరిసరాల రంగులను గుర్తించగలదు.

❖ ప్రవహిస్తున్న నీటిని గొర్రెలు తాగవు.

❖ ఎలుకలు తమ సంతతిని చాలా వేగంగా పెంపొందిస్తాయి. రెండు ఎలుకలు ఏడాదిన్నరకాలంలో పదిలక్షల ఎలుకలను వృద్ధిచేస్తాయి.



❖ ఇంద్రధనస్సు ఎప్పుడూ సూర్యుడికి అభిముఖంగానే ఏర్పడుతుంది.

❖ ఏనుగు తన తొండంతో దాదాపు తొమ్మిది లీటర్ల నీటిని పట్టుకోగలదు.



# మోసము

- డా.జాయ్ చెరియన్
'యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్',
రాం నగర్,
(హైద్రాబాద్)



'మోసము' అనేది సాతానునుండి ఉద్భవించే నీచకార్యము. సాతాను మోసగాడు, యుక్తిపరుడు, తంత్రవాది. వాడు ఎప్పుడూ దేవుని ప్రజలను మోసములో పడవేయాలని పన్నాగములు పన్నుతుంటాడు. దేవుని బిడ్డలను పాపములోకి నెట్టివేయాలని ప్రయత్నిస్తుంటాడు. విశ్వాసులమైన మనము వాని తంత్రములు, యుక్తులను మోసమును కనిపెట్టి వాని ఉచ్చులో పడకుండ జాగ్రత్తగా ఉండాలి. సాతాను వలయంలో చిక్కుకోకుండ మెలకువ కలిగి ప్రార్థించాలి. దేవుని సన్నిధిలో నిటారుగా నిలబడుటకు యథార్థముగా నడుచుకోవడానికి సహాయము చేయుమని దేవుని కృప కొరకు వేడుకోవాలి. హృదయంలో నుండి మోసము,కపటము తొలగించుకోవాలి.

ఈ లోకము మోసముతో నిండియున్నది. ఏ మనుష్యులనూ నమ్మడానికి వీలులేదు. స్వార్థముతో ఇతరులను మోసగిస్తున్నారు. మోసపూరితమైన ఈ లోకములో నమ్మదగినవాడు, యథార్థవంతుడు దేవుడొక్కడే.నీవు ఆయననే నమ్ముకోవాలి. ఆయనే నిన్ను యథార్థమార్గములో నడిపిస్తాడు. ఆదిలోనే హవ్వను దేవుడు తినవద్దన్న పండును తినమని అపవాది మోసగించాడు. సర్పము సాతానుకు చిహ్నముగా ఉంది. ఎందుకంటే అది యుక్తిగలది. అది ఎప్పుడూ చక్కగా వెళ్లదు. వంకర టింకరగా మెలికలు తిరుగుతూ వెళుతుంది. అలాగే అపవాది కూడ వక్రబుద్ధి కలిగి విశ్వాసులను యథార్థమైన చక్కని మార్గమునుండి వైదొలగిస్తాడు. మోసగించి పాపములో పడవేసి విశ్వాసులను దేవునికి దూరము చేస్తాడు. వాక్యము ధ్యానిస్తున్న నీలో ఇలాంటి వక్రబుద్ధి, మోసము ఉంటే తొలగించుకొని యేసురక్తముద్వారా కడుగబడి పరిశుద్ధపరచబడాలి.నీవు ఇతరులను మోసగిస్తే నీవు కూడ మోసపోతావు. మోసమును విత్తితే మోసమనే పంటను కోస్తావు జాగ్రత్త! వాక్యములో గమనిస్తే యాకోబు తన అన్నయైన ఏశావును మోసగించాడు. తండ్రియైన ఇస్సాకును మోసగించాడు. ఫలితముగా మాయమైన లాబాను చేత మోసగింపబడ్డాడు.

**"మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు; మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును."** – గలతీ 6:7

ఇతరులను మోసగించి పైకి రావాలి; మనుష్యులను మభ్యపరచి ధనము సంపాదించాలి అనుకుంటున్నావా? అది దేవుని కయిష్టమైనది. దాని వలన నీకు నష్టమే గాని లాభమేమీ కలుగదు. మనుష్యుల కళ్లు కప్పగలవేమో గాని దేవుని కళ్లు కప్పలేవు.దేవుని శిక్ష తప్పించుకోలేదు. కాబట్టి ఇతరులను మోసగించే స్వభావమును విడిచిపెట్టాలి.

**"మోసముచేత సంపాదించిన ధనము క్షీణించిపోవును."** – సామెత 13:11

కొందరు మోసము చేసి, వివాహములు చేస్తారు. వధూవరులలో ఉన్న లోపములు కప్పిపుచ్చి లేనిపోని మాటలు చెప్పి పెళ్లిళ్తే చేస్తారు గాని ఆ కాపురములు కలకాలము నిలుస్తాయా? పెళ్లైన తరువాత వారి అసలు రంగు బయటపడితే కాపురము నిలువదు. ఇలాంటివన్ని విశ్వాసులైనవారికి తగవు. యథార్థముగా ఉన్నది ఉన్నట్లు నిజమే చెప్పాలి. యథార్థముగా ప్రవర్తించేవారికి దేవుడు ఏ మేలు చేయకమానడు. కొందరు చిట్టీల వ్యాపారమని చెప్పి మోసగిస్తారు. ప్రజల డబ్బును తీసికొని రాత్రికి రాత్రి ఉడాయిస్తారు. భూముల క్రయవిక్రయాలు కూడా మోసమే. ఒక భూమినే ఇద్దరు ముగ్గురికి అమ్ముతారు. కొన్నతరువాత తెలుస్తుంది. ఒప్పంద పత్రాలు సరిగ్గా లేవని. అప్పుడు కోర్డుల చుట్టు పోలీస్ స్టేషన్ల చుట్టు తిరుగుతారు. కావున తెలివికలిగి ప్రతిదానిని వివేచించాలి.ఎవరిచేత మోసగించబడకుండ జాత్రత్తగా ఉండాలి. మోసముతో నిండిన లోకములో ఉన్నాము కాబట్టి మోసములో పడకుండ మనము తప్పింపబడాలంటే ప్రార్థన చేయాలి. మోసగాని ఉచ్చులో పడకుండ, నీ కాలు చిక్కకుండ దేవుడు నిన్ను తప్పిస్తాడు.

**"నరుల చెడుతనము భూమిమీద గొప్పదనియు, వారి హృద యము యొక్క తలం పులలోని ఊహ అంతయు ఎల్ల ప్పుడు కేవ లము చెడ్డదనియు యెహోవా చూచి తాను భూమిమీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను."** – ఆది 6:5,6

నీ జీవితములో యథార్థత లేకుంటే దేవుడు నొచ్చుకుంటాడు. ఎప్పుడూ దేవుని పరిశుద్ధాత్మను దు:ఖపరచకూడదు. నీహృదయములో ఉన్న చెడుతనమంతా తొలగించుకోవాలి.

**"దేవుడు నరులను యథార్థవంతులనుగా పుట్టించెను గాని వారు వివిధమైన తంత్రములు కల్పించుకొని యున్నారు."** – ప్రసంగి 7:29

కుటుంబములలో భార్య భర్తను; భర్త భార్యను; పిల్లలు తలిదండ్రులను మోసము చేస్తున్నారు. కుటుబములలో నెమ్మది, సమాధానము, ప్రేమ లేకుండా పోతున్నారు. కొందరు పనివారు యజమానులను మోసగిస్తారు. ఇలాంటి మోసపూరితమైన క్రియలు జరిగించడము దేవుని కయిష్టము. మోసము చేస్తూ పోతుంటే దేవుని ఉగ్రత తప్పించుకోలేవు.

**"అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణవలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మతేటగా చెప్పుచున్నాడు."**

– 1 తిమోతి 4:1,2.

కడవరి దినములలో మోసపరిచే ఆత్మలు, అబద్ధ ప్రవక్తలు బయలుదేరుతారు. కొందరు దేవుని వాక్యమునందు ఆకర్షితులు కాకుండ దొంగ ప్రవచనముల తట్టుపరుగెడతారు. మోసపరచే ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి విశ్వాస భ్రష్టులవుతారని పౌలు భక్తుడు చెపుతున్నాడు. వాక్యమే దేవుడు. వాక్యమును మించినది ఏదీ లేదు. భూమ్యాకాశములు గతించినా, దేవుని వాక్యము నిత్యము నిలుస్తుంది. అందుకే వాక్యమేమి సెలవిస్తుందో దాని ప్రకారము నడుచుకోవాలి. దయ్యముల బోధయందు, మోసపరచే ఆత్మల తట్టు పరుగులు తీసి విశ్వాసభ్రష్టులు కాకుండ సజీవమైన దేవుని వాక్యము నీ త్రోవలకు వెలుగుగా ఉండి నీవే మోసములో పడకుండ, పాపపు అంధకారములో పడి నశించకుండ నిన్ను కాపాడుతుంది.

**"మీలో ప్రతివాడును తన పొరుగువాని విషయమై జాగ్రత్తగా నుండవలెను; ఏ సహోదరునినైనను నమ్మకుడి, నిజముగా ప్రతి సహోదరుడును తంత్రగొట్టయితన సహోదరుని కొంపముంచును; ప్రతి పొరుగువాడును కొండెములు చెప్పుటకై తిరుగులాడుచున్నాడు. సత్యము పలుకక ప్రతివాడును తన పొరుగువానిని వంచించును, అబద్ధములాడుట తమ నాలుకలకు అభ్యాసముచేసియున్నారు, ఎదుటివాని తప్పులు పట్టవలెనని ప్రయాసపడుదురు. నీ నివాసస్థలము కాపట్యము మధ్యనే యున్నది, వారు కపటులై నన్ను తెలిసికొననొల్లకున్నారు; ఇదే యెహోవా వాక్కు. కావున సైన్యములకధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. ఆలకింపుము, వారిని చొక్కము చేయునట్లుగా నేను వారిని కరగించుచున్నాను, నా జనులనుబట్టి నేను మరేమి చేయుదును? వారి నాలుక ఘాతుక భాణము, అది కాపట్యము పలుకుచున్నది; ఒకడు మనస్సులో వంచనాభిప్రాయముంచుకొని, నోట తన పొరుగువానితో సమాధానముగా మాటలాడును. నేను ఈ సంగతులను తెలిసికొని వారిని శిక్షింపకపోదునా? ఇట్టి జనులకు నేను ప్రతిదండన చేయకుందునా? ఇదే యెహోవా వాక్కు."**

– యిర్మీయా 9:4-9.

మోసము, వంచన, కపటము శిక్షకు కారణమవుతాయి. మోసము చేస్తూ అన్నీ చెల్లిపోతాయని అనుకోవద్దు. హృదయమంతా విషముతో నింపుకొని పైకి మాత్రము తీయగా సమాధానముగా మాట్లాడినంత మాత్రమున హృదయములను పరిశోధించువాడు నీ హృదయములో ఉన్న కపటమును వంచనను గుర్తించలేడా? నీవు నీ సహోదరులతో కొండెములు చెపుతు అబద్ధములతో కొంపలు ముంచుతుంటే సత్యమైయున్న దేవుడు నీ తంత్రములను గ్రహించలేడా? నీవు ఎవరి కళ్లు కప్పినా దేవుని కండ్లు కప్పలేవు. నీ హృదయాంతరంగములో దాగియున్న ప్రతి రహస్య పాపమును విడిచిపెట్టాలి. లేకుంటే దేవుని ఉగ్రత నీ మీదకు వస్తుంది. శిక్ష తప్పించుకోలేవు.

క్రీస్తును కలిగిన జీవితములో వంచనకు, మోసమునకు చోటు ఉండకూడదు. అపవాదికి చోటివ్వవద్దు. నీ హృదయములో ప్రభువు సంహాసనాసీనుడై నిన్ను పాలించాలి. నీ హృదయమే దేవుని రాజ్యముగా మారిపోవాలి. దేవునికయిష్టమైన పాపమును తొలగించుకొని యేసురక్తములో కడుగబడి పరిశుద్ధపరచబడి యథార్థముగా దేవుని మార్గములో నడుచుకోవాలి. యథార్థవంతులకు దేవుడు తోడుగా ఉంటాడు. యథార్థవంతుల గుడారము వర్ధిల్లుతుంది. యథార్థవంతుల త్రోవ రాజమార్గము. దేవుడు సత్యవంతుడు, యథార్థవంతుడు, ఆయనలో ఏ కపటము లేదు. ఆయన యందు ఏ చంచలత్వమైనను లేదు. కాబట్టి ఆయన పిల్లలముగా ఆయనను పోలి జీవించాలి.

చాలా మంది రెండురకముల స్వభావము కలిగి ద్విమనస్కులుగా ఉంటారు. ఇంట్లో ఒకలాగ బయయట ఇంకొకలాగ; అందరిముందు ఒక లాగా, ఒంటరిగా ఉన్నప్పుడు ఇంకొకలాగా ప్రవర్తిస్తారు. ఇలాంంటి ద్విమనస్కులను దేవుడు ద్వేషిస్తాడు. ఇది సర్పగుణం. పాముకు రెండు నాలుకలుంటాయి. కొందరు ఆదివారము మందిరమునకు వచ్చినప్పుడు భక్తుల్లాగా (నటిస్తు) ఉంటారు. సోమవారం నుండి శనివారము వరకు విచ్చలవిడిగా ఇష్టానుసారముగా ప్రవర్తిస్తారు. ఇది విశ్వాసులకు తగదు. పరిశుద్ధాత్మ దేవుడు- నీ ప్రవర్తన జాగ్రత్త అని హెచ్చరించినప్పుడు ఆ స్వరమునకు లోబడి నీ ప్రవర్తన సరిచేసుకోవాలి. పవిత్రమైన ప్రవర్తన కలిగి వాక్యపు వెలుగులో నడుచుకుంటూ పరిశుద్ధుల సహవాజ్ఞసములో పాలుపంచుకోవాలి. ఎడతెగక ప్రార్థించాలి, దివారాత్రులు దేవుని వాక్యము ధ్యానించాలని పరిశుద్ధాత్ముడు చెపుతుంటాడు. కాని మోసగాడు, తంత్రగాడైన సాతాను – నీ భక్తి జీవితము ఆదివారము చాలు, మిగిలిన సమయము లోకానుసారముగా సడుచుకో ఏమికాదు అంటూ నిన్ను మోసగిస్తాడు. తిని, త్రాగి సుఖించుమని, సంతోషించుని చెపుతాడు. విశ్వాసిగా నీవు సాతాను స్వరమును త్రోసిపుచ్చి పరిశుద్ధాత్మ స్వరమునకే లోబడాలి. ఆయన జీవముగల దేవుడు. ఎల్లప్పుడు మన మధ్యనే ఉన్నాడు. ఆయన నిన్ను విడువడు ఎడబాయడు. తల్లియైనా మరిచిపోతుందేమో గాని దేవుడు నిన్ను మరువడు. తన అరచేతులలో ఆయన నిన్ను చెక్కుకున్నాడు. పర్వతములు తొలగినను మెట్టలు తత్తరిల్లినను దేవుని కృప నిన్ను విడిచిపోదు. నీవు కుడికి తిరిగినా, ఎడమకు తిరిగినా ఇదే త్రోవ దీనిలో నడుచుకోమని చెపుతాడు. బిడ్డా, ఇది నీకు తగదు. నీవు ఈ మార్గం గుండా వెళితే కీడు, శిక్ష, శాపము వస్తుందని హెచ్చరిస్తాడు. నీవు పరిశుద్ధాత్మకు లోబడి నీ ప్రవర్తన చక్కదిద్దుకొని తిన్ననైన యథార్థమార్గములో నడవాలి. రెండు తలంపుల మధ్య తడబడితే అది నిన్ను నాశనములోకి ఈడుస్తుంది. కాబట్టి నీ గురి, గమ్యము దేవుడై యుండాలి

ఈ రోజుల్లో భక్తి జీవితములో కూడ మోసమే చూస్తున్నాము. భక్తి ముసుగులో మోసము, అక్రమము విస్తరిస్తుంది. నీవు ఈ లోకములో ఉన్నప్పుడు అన్నీ గుర్తించగలగాలి. ఎవరూ నిన్ను మోసగించకుండ జాగ్రత్త పడాలి. నీవు దేవుని మాటల ప్రకారము విని దాని ప్రకారము నడువకుంటే నిన్ను నీవు మోసపుచ్చుకున్నట్లే. దేవుని మాటల ప్రకారము నడువకుండ నిన్ను నీవు భక్తిపరుడవని అనుకున్నట్లయితే నీ భక్తి వ్యర్థము; నిన్ను నీవే మోసపుచ్చుకుంటున్నావు.

హృదయము అన్నిటికంటే మోసకరమైనది. కాబట్టి నీ హృదయమును భద్రముగా కాపాడుకోవాలి. పరిశుద్ధాత్మకు నిలయమైన హృదయమును ప్రార్థన, దేవుని వాక్యము, దేవుని సన్నిధితో నింపుకోవాలి.

నాలుక కూడా చాలా మోసకరమైనది. నాలుకతోనే దేవుని స్తుతిస్తాము. అదే నాలుకతో దేవుని ప్రజలను శపిస్తాము. అది సరికాదు. నీ నోటిని, నాలుకను స్వాధీనములో పెట్టుకోవాలి. నాలుకతో మోసకరమైన మాటలు, అబద్ధములు, కొండెములు మాట్లాడకుండ జాగ్రత్తపడాలి. కపటమైన మాటలు చెడ్డమాటలు పలుకకూడదు.

**"మోసము చేయువాడు నా యింట నివసింపరాదు అబద్ధములాడువాడు నా కన్నుల యెదుట నిలువడు."**

– కీర్తన 101:7

మోసము చేయువారు దేవుని సన్నిధిలో నిలువలేరు; అందుకే నీతి యథార్థముగా ప్రవర్తించాలి.

**"మోసము చేసి తెచ్చుకున్న ఆహారము మనుష్యులకు బహు ఇంపుగా ఉండును. పిమ్మట వాని నోరు మంటితో నింపబడును."** – సామెత 20:17

మోసము చేసి సంపాదిస్తే, అన్యాయపు సొమ్ము ఆశిస్తే నీ నోరు మంటితో నింపబడుతుంది జాగ్రత్త! మోసగాండ్రు, లంచగొండులు, అన్యాయస్థులు దేవుని రాజ్యమును స్వతంత్రించుకోలేరు.

**"అనేకులు నా పేరట వచ్చి – నేనే క్రీస్తునని చెప్పి పలువురికి మోసపరచెదరు. అనేకులైన అబద్ధ ప్రవక్తలు వచ్చి పలువురిని మోసపరచెదరు."** – మత్తయి 24:5,12.

ఈ రోజుల్లో దేఉవని సేవ వ్యాపారముగామారిపోయింది. ఆత్మల భారముతో సేవచేసేవారు తక్కువైపోయారు.అబద్ధ ప్రవక్తలు పలువురిని మోసపరుస్తున్నారు. కన్నీటితో విత్తువాడు సంతోషముతో పంట కోస్తాడు. పిడికెడు విత్తనములు పట్టుకొని ఏడ్చుచు విత్తువాడు సంతోషముతో పనలు మోసుకొని వస్తాడు. ఇలాగు కన్నీళ్లతో ఉపవాసముతో ఆత్మల భారముతో కృషి చేసేవారు గతించిపోయారు. అబద్ధ ప్రవక్తలచేత మోసగింపబడకుండ జాగ్రత్తపడాలి.

కొందరు ఎప్పుడూ శారీరకరమైన సౌందర్యము కాపాడుకోవాలని ఎంతో తాపత్రయపడుతు ఎన్నో ప్రయత్నములు చేస్తారు. గాని పరిశుద్ధ గ్రంథములో **"అందము మోసకరము, సౌందర్యము వ్యర్థము యెహోవాయందు భయభక్తులు కలిగిన స్త్రీ కొనయాడబడును."** – సామెత 31:30 అని ఉంది. అందము మోసకరము సౌందర్యము వ్యర్థమంటున్నాడు. కాబట్టి ఆత్మీయ సౌందర్యము కొరకు ప్రయాసపడాలి. అందముగా కనబడుట తప్పుకాదు గాని నీ దృష్టంతా అందము కాపాడుకోవడము మీద పెట్టకుండ దేవుని మీద ఉంచాలి. యెహోవాయందు భయభక్తులు కలిగిన స్త్రీ కొనియడబడుతుంది. అందము తాత్కాలికమైనది. వయస్సు మీద పడుతున్న కొలది అందము గతించిపోతుంది. మోసకరమైన శారీరక అందము కాపాడుకోవడము కంటే ఎన్నడూ నశింపని నీ ఆత్మీయ సౌందర్యము కాపాడుకోవాలి.

ప్రార్థన : ప్రభువా, 'మోసము' సాతాను కార్యమని ఇంతవరకు వాక్యములో నుండి నేర్చుకున్నాము. మాలో నుండి మోసమును తొలగించి మా హృదయమును నీ రక్తముతో పవిత్రపరచి శ్రేష్టమైన చక్కని యథార్థ మార్గములో నడిపించుమని యేసునామములో అడుగుతున్నాము తండ్రీ. ఆమేన్!

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు

# సత్యం తెలుసుకోండి

**ఈ** లోకంలో సత్యం కంటే విలువైనది ఏదీ లేదు, సత్యం కంటే అందమైన మాటా లేదు. ఈ భూమి మీద ఉన్న ఏ దేశంలో అయినా, ఏ రాష్ట్రంలో అయినా, ఏ స్థలంలో అయినా సత్యం సత్యమే.

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మహనీయుడు అబ్రహం లింకన్ ఒకనితో వాదిస్తూ నేను చనిపోతాను, నా పేరు మరిచిపోతారు. గాని "నేను ప్రయాసపడ్తున్న సూత్రాలు నిలిచివుంటాయి" అని చెప్పారు. కాలం మారినా తరాలు మారినా యుగాలు మారినా సత్యం మాత్రం మారదు. అది చాలా శక్తివంతమైనది. సత్యం కనుమరుగౌతున్న రోజుల్లో మనం ఉన్నాం. ఎటుచూసినా అసత్యం, అజ్ఞానం. సత్యం తెలియక మనుషులు ఎన్నో ఇబ్బందుల పాలవుతున్నారు. దూరంగా ఉన్న కొండ నునుపు అన్నట్టు దూరం నుంచి సత్యం అనుకుని దగ్గరకెళ్ళాక అది అసత్యంగా కనబడుతోంది. చదువులో, వ్యాపారంలో, కుటుంబంలో, ముఖ్యంగా మన జీవితంలో సత్యవంతులుగా బ్రతకడం ఎలా? అసలు ఇది సాధ్యమేనా? అవును ఇది సాధ్యమే!

బైబిల్‌లో "దేవుని వాక్యమే సత్యము" (యోహాను 17:17) అని రాసి ఉంది. అవును ఇది నిజం. యేసు ప్రభువు మాటలు నిత్యసత్యాలు అవి మారనివి. మనుష్యుల్ని మార్చేవి కూడా. యేసుప్రభువు మాటలు అబద్ధాలు, అసత్యాలు అని ఎవ్వరూ అనరు, అనలేరు. అవి జ్ఞానం లేనివారికి జ్ఞానాన్ని ఇస్తాయి. శాంతి సమాధానాలు లేని వారికి శాంతిని ప్రసాదిస్తాయి. బ్రతుకు బాటలో వెలుగునిస్తాయి.

సత్యం మిమ్మల్ని స్వతంత్రులుగా చేస్తుంది అని బైబిలు గ్రంథం చెబుతుంది. సత్యం తెలుసుకుంటే మనం స్వతంత్రులము అవుతాం. మన జీవితం మారుతుంది. అసలు సత్యం ఏమిటి? అది ఎక్కడ దొరుకుతుంది? అని ఎంతో మంది విశ్వప్రయత్నాలు చేసారు. చేస్తున్నారు కూడా. కాని, సత్యం గూర్చి వివరంగా క్రొత్తనిబంధన అనే బైబిలు పుస్తకాన్ని చదవండి. జీవిత విధానాన్ని తెలుసుకోండి. మాకు వ్రాయండి. ఆ పుస్తకాన్ని మీకు ఉచితంగా పంపిస్తాం.

**నిరీక్షణ**

ఇదీ అడ్రసు
పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,
విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

టూకీగా..! 'క్రైస్ట్ కేర్ ఎన్ క్యూర్ మినిస్ట్రీస్' వారి ఆధ్వర్యంలో..

# క్రీస్తు పునరుత్థాన ర్యాలీ



మైలాబత్తుల కుమార్‌బాబుకు

# షష్టిపూర్తి మహోత్సవము



టూకీగా ఇవ్వబడిన ఈ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు మే నెల 'క్రైస్తవనాడు'లో పాఠకులకు అందిస్తాం - ఎడిటర్.

'కల్వరి బాప్టిస్టు చర్చి' ఆధ్వర్యంలో...

# ఐక్య పునరుత్థాన వేడుకలు



విశాఖవ్యాలీ బైబిల్ కాలేజ

# గ్రాడ్యుయేషన్స్ ప్రధానం








Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 18-441/5, Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili, Old dairy farm (Po), Visakhapatnam - 530 040, Andhra Pradesh. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, China Gadili, Visakhapatnam - 40.